**పత్రికా ప్రకటన** **తేది.30.08.2017.**

## వివిధ తరహా నేరాలకు పాల్పడే నిందితుల అరెస్టు

### వారి వద్దనుండి రూ.50 వేలు విలువ చేసే చోరి సొత్తు స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.30.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి రథం సెంటర్ వద్ద, శివాలయం వీది, జెండాచెట్టు వద్ద మరియు ఎమ్.కె బేగ్ మునిస్పాల్ షాపుల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు నిందితునలను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో, దుర్గాపురం, గులాభీతోట ఒక ఇంటి వద్ద బిగించి ఉన్న వాటర్ మోటార్‌ను, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుర్గ గుడివద్ద మహా మండపంలో ఒక పాప వద్దనుండి బంగారు చైను, మరోక వ్యక్తి దుర్గ గుడిలో ఒక వ్యక్తి మెడలోని బంగారు గొలుసును, మరో నిందితుడు దుర్గ గుడి మహా మండపం రెండో ఫ్లోరులో ఒక భ్యాగ్ దొంగిలించగా దానిలోని ఒక సెల్‌ఫోన్, మరయు నగదును దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్దనుండి 50 వేలు విలువ చేసే ఒక వాటర్ మోటర్‌ను మరియు 12 గ్రాముల బంగారు గొలుసు ముక్కలు, ఒక మొటో సెల్‌ఫోల్‌ను స్వాధీనం చేసుకోవడమైనది.

**1) కలపాల బాబురావు (44 సం॥),**

విజయవాడ, మధురానగర్, పప్పుల మిల్లు సెంటర్‌కు చెందిన కలపాల బాబురావు (44 సం॥) ఇతను లారీక్లీనర్‌గా పనిచేస్తు తనకు ఉన్న చెడువ్యసనాకు ఆ వ్యసనాలను తీర్చుకొనుటకు తను సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్నయించుకుని సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో దుర్గాపురంలో ఒక ఇంటి వద్ద బిగించి ఉన్న వాటర్ మోటర్‌ను రాత్రి సమయంలో దొగిలించినాడు, ది.30.08.2017వ తేది ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎమ్.కె బేగ్ మునిస్పాల్ షాపుల వద్ద అనుమానాస్పదంగా మోటర్‌ను కలిగి ఉండుట వలను కలపాల బాబురావు (44 సం॥) అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన వాటర్ మోటర్‌ను స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

**2) గిరిటూరి గణేష్ (25 సం॥):**

విజయవాడ, జక్కంపూడి, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన గిరిటూరి గణేష్ (25 సం॥) ఇతను ఇటికిరాయి పనిచేస్తాడు ఇతడు పాత నేరస్తుడు ఇతనిపై నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడి అరెస్టు అయ్యి జైలుకు వెళ్ళి జైలునుండి బయటకు వచ్చి తన పాత పవృత్తిని మానక తనకు ఉన్న చెడువ్యసనాకు ఆ వ్యసనాలను తీర్చుకొనుటకు తను సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్నయించుకుని ఒన్‌టౌన్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో దుర్గగుడిలో జనాలు రద్దీగా ఉన్న సమయంలో ఒక వ్యక్తి మెడలోని బంగారు గొలుసును దొగిలించినాడు. ఆ దొంగిలించిన గొలుసులో కొంత ముక్కను అమ్ముకుని తన జల్సాలకు వాడుకున్నాట్లు వెల్లడి అయినది, మిగిలిన బంగారు గొలుసు ముక్కను అమ్ముటకు ది.30.08.2017వ తేది ఒన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానస్పదంగా తీరుగుతుండగా గిరిటూరి గణేష్‌ను (25 సం॥)లను అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన సుమారు 8 గ్రాముల బంగారు గొలుసు ముక్కను స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

(మిగతాది 2వ పేజీలో)

**3) ఎర్రా పూర్ణ చంద్రరావు (34 సం॥):**

విజయవాడ, భీమనవారి పేట, సాయిరామ్ థియేటర్‌కు చెందిన ఎర్రా పూర్ణ చంద్రరావు (34 సం॥) ఇతను దుర్గగుడి చెప్పుల స్టాండ్‌లో పనిచేసేవాడు తనకు ఉన్న చెడువ్యసనాకు ఆ వ్యసనాలను తీర్చుకొనుటకు తను సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుర్గగుడిలో లక్ష కుంకుమార్చన చేసే ప్రాంగణంలో ఒక పాపమెడలోని బంగారు గొలుసును దొగిలించినాడు. ఆ దొంగిలించిన గొలుసులో కొంత ముక్కను అమ్ముకుని తన జల్సాలకు వాడుకున్నాట్లు వెల్లడి అయినది, మిగిలిన బంగారు గొలుసు ముక్కను అమ్ముటకు ది.30.08.2017వ తేది ఒన్‌టౌన్, జండా చెట్టు వద్ద అనుమానస్పదంగా తీరుగుతుండగా ఎర్రా పూర్ణ చంద్ర రావు (34 సం॥)ను అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన సుమారు 4 గ్రాముల బంగారు గొలుసు ముక్కను స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

**4) పల్లె రాంబాబు (32 సం॥):**

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రికి చెందిన పల్లె రాంబాబు (32 సం॥) ఇతను రోడ్డు కనస్ట్రక్షన్ పని చేసేవాడు తనకు ఉన్న చెడువ్యసనాకు ఇంట్లో వారితో గొడవపడి ఇంటినుండి బయటకు వచ్చి విజయవాడ దుర్గగుడికి వచ్చి తన వ్యసనాలను తీర్చుకొనుటకు తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని ఒన్‌టౌన్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో దుర్గగుడిలో మహామండపం రెండవ అంతస్తులో కోలాటానికి వచ్చిన భక్తుల బ్యాగ్‌లో ఒక బ్యాగ్‌ను దొగిలించినాడు. అందులో రూ.5,000 నగదు మరియు మోటో కంపినీ సెల్‌ఫోన్‌ను దొంగిలించినాడు వాటిలో రూ.5,000 నగదును తన జల్సాలకు వాడుకున్నాట్లు వెల్లడి అయినది, మోటో కంపినీ సెల్‌ఫోన్‌ను అమ్ముటకు ది.30.08.2017వ తేది ఒన్‌టౌన్, రథం సెంటర్ వద్ద అనుమానస్పదంగా తీరుగుతుండగా పల్లె రాంబాబు (32 సం॥)ను అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన మోటో కంపినీ సెల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.30.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఈ నలుగురు నిందితులను విజయవాడ పరిధిలోని వివిద ప్రాంతాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న 1) కలపాల బాబురావు (44 సం॥), 2) గిరిటూరి గణేష్ (25 సం॥), 3) ఎర్రా పూర్ణ చంద్రరావు (34 సం॥) మరియు 4) పల్లె రాంబాబు (32 సం॥)లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి 50 వేలు విలువ చేసే ఒక వాటర్ మోటర్‌ను, 12 గ్రాముల బంగారు గొలుసు ముక్కలు మరియు ఒక మోటో సెల్‌ఫోల్‌ను స్వాధీనం చేసుకోవడమైనది.